RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, జూలై 12, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 78 | పేజీలు: 8 | వెల : రూ.1



సీఎం రేవంత్ ను కలిసిన ఎమిరేట్స్ విమాన సంస్థ వైస్ ప్రెసిడెంట్

## మధుర గాయని ఎస్.జానకి కన్నుమూత



**ప్రముఖ గాయని ఎస్. జానకి (88) మైసూరులో కన్నుమూత**

**ఆరు దశాబ్దాల కెరీర్‌లో 48 వేలకు పైగా పాటలు పాడిన గానకోకిల**

**2013లో ప్రకటించిన పద్మభూషణ్‌ను సున్నితంగా తిరస్కరించిన వైనం**

**కొద్ది నెలల క్రితమే ఏకైక కుమారుడిని కోల్పోయిన జానకి**

**ఆమె మృతితో భారతీయ సంగీతంలో ఒక శకం ముగిసిందన్న ప్రముఖులు**

భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న ప్రముఖ గాయని, 'దక్షిణ భారత గాన కోకిల'గా ప్రఖ్యాతి గాంచిన ఎస్.జానకి (శిష్టా శ్రీరామమూర్తి జానకి) ఇకలేరు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆమె, శనివారం, జూలై 11న కర్ణాటకలోని మైసూరులో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. ఆరు దశాబ్దాల పాటు తన గాన మాధుర్యంతో కోట్లాది మంది సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసిన జానకమ్మ మరణంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసినట్లయింది. ఆమె మనవరాలు అప్సర వైద్యుల ఈ విషయాన్ని ధ్రువీకరించారు. జానకికి గుండెపోటు రావడంతో ఈ మధ్యాహ్నం 12.49 గంటలకు అపోలో ఆసుపత్రిలో చేర్చారు. అయితే, చికిత్స పొందుతూ రాత్రి 7.30 గంటలకు తుదిశ్వాస విడిచినట్టు ఆసుపత్రి వర్గాలు ప్రత్యేక బులెటిన్ ద్వారా వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న శిష్టా శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జానకి జన్మించారు. ఆమె తండ్రి ఆయుర్వేద వైద్యుడు, ఉపాధ్యాయుడు. బాల్యం ఎక్కువగా

(మిగతా 2వ పేజీలో)



## బ్యారేజీ గేట్లు మూస్తే కూలిపోతాయి

**:: ముఖ్యమంత్రి రేవంత్ హెచ్చరిక**

**కాళేశ్వరం బ్యారేజీల గేట్లు మూయడం ప్రమాదకరమని ముఖ్యమంత్రి హెచ్చరిక**

**పునరుద్ధరణ పూర్తయ్యే వరకు గేట్లు తెరిచే ఉంచాలని స్పష్టీకరణ**

**జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారమే మరమ్మతులు**

**బీఆర్ఎస్ నేతల కమిటీ సిఫార్సులను పక్కనపెడుతున్నట్టు వెల్లడి**

**గత ప్రభుత్వ అవినీతి వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి అని విమర్శలు**

## ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు.. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

**వాణిజ్య నౌకపై దాడికి ప్రతీకారంగానే చర్యలన్న అమెరికా**

**హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన**

**ఒప్పందాన్ని అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్**

**పశ్చిమాసియాలో అత్యంత ప్రమాదకర స్థాయికి ఉద్రిక్తతలు**



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అత్యంత ప్రమాదకర స్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై ఇరాన్ దాడికి ప్రతీకారంగా, శనివారం తెల్లవారుజామున

(మిగతా 2వ పేజీలో)



## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు: కేటీఆర్

మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకుండానే కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయవచ్చన్న కేటీఆర్

100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని వ్యాఖ్య

కాళేశ్వరంను బద్నాం చేయాలనే కుట్రతోనే నీళ్లు ఇవ్వడం లేదని ఆరోపణ

తెలంగాణలో సాగునీటి సంక్షోభం, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై

(మిగతా 2వ పేజీలో)

## వియత్నాంలో భారతీయుల విహారయాత్ర విషాదం

పర్యాటక బోటు బోల్తా.. 15 మంది దుర్మరణం

మృతుల్లో ముగ్గురు ఆంధ్రులు, 10 మంది తమిళులు,

21 మందిని సురక్షితంగా రక్షించిన సహాయక బృందాలు

సెల్‌ఫోన్ కంపెనీ విదేశీ పర్యటనలో చోటుచేసుకున్న ఘోరం

ప్రమాద కారణాలపై వియత్నాం అధికారుల దర్యాప్తు

ప్రధాని మోదీతో పాటు తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం





## మోదీకి న్యూజిలాండ్ గడ్డపై 'హాకా' నృత్యంతో స్వాగతం

**న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ**

**మావోరీ ఆదివాసీల 'హాకా' నృత్యంతో ఘన స్వాగతం**

**40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు వెళ్లిన తొలి భారత ప్రధాని**

**ఇరు దేశాల సంబంధాలు 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి**

## ప్రపంచ వాయుసేనల్లో భారత్‌కు 3వ స్థానం.. మరోసారి చైనాను అధిగమించిన ఐఏఎఫ్

**గ్లోబల్ ఎయిర్ పవర్ ర్యాంకింగ్స్‌లో భారత వాయుసేనకు మూడో స్థానం**

**వరుసగా ఐదో ఏడాది చైనాను అధిగమించిన ఐఏఎఫ్**

**అమెరికా, రష్యా తర్వాత మూడో శక్తివంతమైన వాయుసేనగా గుర్తింపు**

**నాణ్యత, ఆధునికీకరణ వల్లే భారత్‌కు మెరుగైన ర్యాంకు**

**1,716 విమానాలతో పటిష్ఠంగా ఉన్న భారత వాయుసేన**



## జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తు: సీఎం చంద్రబాబు

నేడు ప్రపంచ జనాభా దినోత్సవం

విజయవాడలో జరిగిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు

జనాభా నియంత్రణ నుంచి సంరక్షణ వైపు ప్రభుత్వ విధానం

'పిల్లలే సంపద' పేరుతో కొత్త కార్యక్రమానికి నాంది

యువత నైపుణ్యం, వృద్ధుల అనుభవం దేశానికి ఆస్తి అన్న సీఎం

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన మార్పుపై సంకేతం

మైక్రో కుటుంబాల కన్నా ఉమ్మడి కుటుంబాలే మేలని వ్యాఖ్య



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర జనాభా విధానంపై ఒక సంచలనాత్మక, కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వాలు అనుసరించిన 'జనాభా నియంత్రణ' విధానానికి స్వస్తి పలికి, 'జనాభా సంరక్షణ' అనే కొత్త దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. "జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తు" అనే నినాదాన్ని ఇస్తూ, భవిష్యత్తులో 'పిల్లలే సంపద' అనే మాటను నిజం చేసి చూపిస్తామని ఆయన ప్రకటించారు. విజయవాడలో నేడు (జులై 11) జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ప్రభుత్వాలు జనాభా నియంత్రణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాయని, అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారిని అనర్హులుగా ప్రకటించే నిబంధనలు కూడా తెచ్చామని

(మిగతా 2వ పేజీలో)

## మా నాన్న మృతికి ప్రతీకారం తప్పదు: మొజ్తబా ఖమేనీ



**తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ప్రతిజ్ఞ**

**అమెరికా-ఇజ్రాయెల్ దాడిలోనే తండ్రి ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం**

**హంతకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని టెలిగ్రామ్‌లో హెచ్చరిక**

**ఫిబ్రవరి దాడిలో గాయపడిన మొజ్తబా.. తండ్రి అంత్యక్రియలకు దూరం**

వాయిస్ ఆఫ్ ప్రజలు

ఆదివారం, జూలై 12, 2026

### ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు..

# పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు

అమెరికా సైన్యం ఇరాన్‌పై మరోసారి భీకర దాడులు జరిపింది. వారం వ్యవధిలో ఇరాన్‌పై అమెరికా దాడులకు దిగడం ఇది మూడోసారి కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం తెల్లవారుజామున 5:45 గంటలకు ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా బలగాలు దాడులు చేశాయి. అంతకుముందు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ), హర్మూజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న 'ఎమ్/వి జీఎఫ్ఎస్ గెలాక్సీ' అనే వాణిజ్య నౌకపై దాడి చేసింది. ఈ ఘటనలో నౌక ఇంజిన్ రూమ్ తీవ్రంగా దెబ్బతిని మంటలు చెలరేగాయి. ఒక సిబ్బంది కూడా అదృశ్యమయ్యారు. వాణిజ్య నౌకలపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఈ దాడులు జరిపినట్లు సెంట్‌కామ్ స్పష్టం చేసింది. ఈ దాడులపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ "ఇరాన్ తప్పుడు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు దానికి తగిన మూల్యం చెల్లించుకుంటోంది" అని తీవ్రంగా హెచ్చరించారు.



**హర్మూజ్ జలసంధి మూసివేత**

అమెరికా దాడులకు కొన్ని గంటల ముందే ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన వాణిజ్య రవాణా మార్గమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలో అమెరికా జోక్యం ఆగిపోయే వరకు ఏ అంతర్జాతీయ నౌకను అనుమతించేది లేదని ఐఆర్‌జీసీ నేవీ స్పష్టం చేసింది. దశాబ్దాలుగా ఇది అంతర్జాతీయ జలమార్గంగా ఉన్నప్పటికీ, తమ సార్వభౌమ ప్రాంతంగా పరిగణిస్తూ నౌకల నుంచి పన్నులు వసూలు చేస్తామని ఇరాన్ వాదిస్తోంది. అమెరికా దాడుల తర్వాత ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపం, బందర్ అబ్బాస్, సిరిక్‌లలో భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

**తప్పంతా అమెరికాదేనన్న ఇరాన్**

ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందిస్తూ, అమెరికానే తమ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపించారు. అంతర్జాతీయ మార్కెట్లో ఇరాన్ చమురు అమ్ముకోవడానికి ఇచ్చిన మినహాయింపులను అమెరికా ఏకపక్షంగా రద్దు చేయడమే దీనికి కారణమన్నారు. అయితే, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ దాడులకు పాల్పడటం వల్లే చమురు మినహాయింపులు రద్దు చేశామని అమెరికా వాదిస్తోంది. ఈ పరస్పర దాడులు, ఆరోపణలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింతగా ముదిరింది.

# వియత్నాంలో భారతీయుల విహారయాత్ర విషాదం

**పర్యాటక బోటు బోల్తా.. 15 మంది దుర్మరణం**

**మృతుల్లో ముగ్గురు ఆంధ్రులు, 10 మంది తమిళులు,**

**21 మందిని సురక్షితంగా రక్షించిన సహాయక బృందాలు**

**సెల్‌ఫోన్ కంపెనీ విదేశీ పర్యటనలో చోటుచేసుకున్న ఘోరం**

**ప్రమాద కారణాలపై వియత్నాం అధికారుల దర్యాప్తు**

**ప్రధాని మోదీతో పాటు తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం**



న్యూఢిల్లీ : వియత్నాంలో భారతీయుల విహారయాత్ర పెను విషాదంగా మారింది. ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో పర్యాటకులతో వెళ్తున్న బోటు సముద్రంలో బోల్తాపడటంతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు, పదిమంది తమిళనాడుకు చెందిన వారు, ఇద్దరు కేరళవాసులు ఉన్నారు. మరో 21 మందిని భద్రతా, నౌకాదళ బృందాలు సురక్షితంగా రక్షించగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ మొబైల్ ఫోన్ కంపెనీ నిర్వహించిన విదేశీ పర్యటనలో భాగంగా భారత్ నుంచి సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 35 మంది, తెలంగాణ నుంచి 40 మంది ఈ పర్యటనలో పాల్గొన్నారు. శనివారం సైట్‌సీయింగ్ కోసం మూడు బోట్లలో పర్యాటకులు బయలుదేరగా, 32 మంది పర్యాటకులు, నలుగురు సిబ్బందితో ప్రయాణిస్తున్న ఒక బోటు హాన్ మే రూట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. అన్‌థోయ్ పోర్టుకు సుమారు 400 మీటర్ల దూరంలో అకస్మాత్తుగా వాతావరణం మారి సముద్రంలో అలలు ఉద్ధృతంగా మారడంతో బోటు అదుపుతప్పి బోల్తాపడింది. కొందరు ప్రయాణికులు నీటిలోకి దూకగా, మరికొందరు బోటుతో పాటు మునిగిపోయారు. సమాచారం అందుకున్న వియత్నాం సరిహద్దు భద్రతా దళం, నౌకాదళ బృందాలు సహాయక చర్యలు చేపట్టి 21 మందిని రక్షించాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రతికూల వాతావరణంతో పాటు బోటులో సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. హనోయిలోని భారత రాయబార కార్యాలయం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి బాధిత కుటుంబాలకు సమాచారం అందిస్తోంది. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేసి, ప్రాణాలతో బయటపడిన వారిని స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమిళనాడు ముఖ్యమంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు సహాయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్‌కు చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్ మహ్మద్ ముక్తదీర్ తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. నీళ్లంటే భయం ఉండటంతో బోటు ఎక్కకుండా వెనక్కి తగ్గిన ఆయన, అనంతరం తాను క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.



## మోదీకి న్యూజిలాండ్ గడ్డపై

# 'హాకా' నృత్యంతో స్వాగతం

**న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ**

**మావోరీ ఆదివాసీల 'హాకా' నృత్యంతో ఘన స్వాగతం**

**40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు వెళ్లిన తొలి భారత ప్రధాని**

**ఇరు దేశాల సంబంధాలు 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి**

భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రకటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి న్యూజిలాండ్ పర్యటనలో అపూర్వ గౌరవం లభించింది. సుమారు 40 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. ఆక్లాండ్‌లోని గవర్నమెంట్ హౌస్‌లో ప్రధాని మోదీకి ఆ దేశ ఆదిమవాసీ మావోరీ తెగ తమ సాంప్రదాయ 'హాకా' నృత్యంతో గంభీరంగా స్వాగతం పలికింది. శక్తివంతమైన కదలికలు, ప్రత్యేకమైన హావభావాలతో ప్రదర్శించే 'హాకా' నృత్యం, తమ దేశానికి వచ్చిన గౌరవనీయ అతిథులకు స్వాగతం పలకడానికి, బలం, ఐక్యతకు చిహ్నంగా మావోరీలు ప్రదర్శిస్తారు. అనంతరం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్, మోదీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఆహ్వానించారు. ఈ పర్యటనలో ఇరు దేశాల నాయకులు ద్వైపాక్షిక సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనికోసం 'రోడ్‌మ్యాప్ టు 2030'ను కూడా ఆవిష్కరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, వ్యవసాయం, విద్య, పర్యాటకం వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

## ప్రపంచ వాయుసేనల్లో భారత్‌కు 3వ స్థానం..

## మరోసారి చైనాను అధిగమించిన ఐఏఎఫ్

**గ్లోబల్ ఎయిర్ పవర్ ర్యాంకింగ్స్‌లో భారత వాయుసేనకు మూడో స్థానం**

**వరుసగా ఐదో ఏడాది చైనాను అధిగమించిన ఐఏఎఫ్**

**అమెరికా, రష్యా తర్వాత మూడో శక్తివంతమైన వాయుసేనగా గుర్తింపు**

**నాణ్యత, ఆధునికీకరణ వల్లే భారత్‌కు మెరుగైన ర్యాంకు**

**1,716 విమానాలతో పటిష్ఠంగా ఉన్న భారత వాయుసేన**



ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన వాయుసేనల జాబితాలో భారత వాయుసేన (ఐఏఎఫ్) మరోసారి తన సత్తా చాటింది. వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడరన్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్ (డబ్ల్యుడీఎంఎంఏ) విడుదల చేసిన 2026 గ్లోబల్ ఎయిర్ పవర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో వరుసగా ఐదో ఏడాది కూడా చైనాను వెనక్కి నెట్టి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికాకు చెందిన వివిధ వైమానిక విభాగాలు అగ్రస్థానంలో ఉండగా, రష్యా రెండో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో, స్వతంత్ర జాతీయ వాయుసేనల పరంగా విశ్లేషిస్తే అమెరికా, రష్యాల తర్వాత ప్రపంచంలోనే మూడో అత్యంత శక్తిమంతమైన వాయుసేనగా భారత్ నిలిచినట్లవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. డబ్ల్యుడీఎంఎంఏ 'ట్రూ వాల్యూ రేటింగ్' (టీవీఆర్) ఆధారంగా ఈ ర్యాంకులను కేటాయించింది. ఇందులో భారత వాయుసేన 69.4 పాయింట్ల స్కోరు సాధించగా, చైనా వాయుసేన 63.8 స్కోరుతో వెనుకంజలో ఉంది. కేవలం విమానాల సంఖ్యనే కాకుండా వాటి సాంకేతిక సామర్థ్యం, పైలట్ల శిక్షణ, లాజిస్టిక్స్, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునికీకరణ వంటి కీలక అంశాలను డబ్ల్యుడీఎంఎంఏ పరిగణనలోకి తీసుకుంది. భారత వాయుసేన వద్ద సుమారు 1,716 విమానాలు ఉన్నాయి. ఇందులో ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లు, రవాణా విమానాలు సమతూకంలో ఉండటం వల్లే చైనా కంటే మెరుగైన ర్యాంకు లభించింది. అయితే, భారత వాయుసేన ముందు ప్రస్తుతం కొన్ని సవాళ్లు ఉన్నాయి. దేశ రక్షణకు అవసరమైన 42 ఫైటర్ స్క్వాడ్రన్లకు బదులుగా ప్రస్తుతం 29 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేసేందుకు 180 తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానాల కొనుగోలుతో పాటు, స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ విమానాల తయారీని ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.

# మధుర గాయని ఎస్.జానకి కన్నుమూత



సిరిసిల్లలో గడిచింది. తొమ్మిదేళ్ల వయసులోనే తొలిసారి వేదికపై పాడి తనలోని గాన ప్రతిభను చాటుకున్నారు. మేనమామ సలహాతో మద్రాసు చేరిన ఆమె, ఏవీఎం స్టూడియోస్‌లో సంగీత దర్శకుడు ఆర్. సుదర్శనం వద్ద తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలైయాట్టు'తో నేపథ్య గాయనిగా అరంగేట్రం చేసిన జానకి, అదే ఏడాది తెలుగులో 'ఎమ్మెల్యే' చిత్రంలో పాడారు. తొలి సంవత్సరంలోనే ఏకంగా ఆరు భాషల్లో పాటలు పాడి అబ్బురపరిచారు. ఆమె ఆరు దశాబ్దాల సుదీర్ఘ సంగీత ప్రస్థానంలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు 20 భారతీయ భాషల్లో, అలాగే ఇంగ్లీష్, జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లోనూ కలిపి 48,000కు పైగా పాటలను రికార్డ్ చేశారు.

## మా నాన్న మృతికి ప్రతీకారం తప్పదు: మొజ్తబా ఖమేనీ

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరాయి. తన తండ్రి, ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ శపథం చేశారు. టెలిగ్రామ్ ద్వారా విడుదల చేసిన సందేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడిలో అలీ ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన తండ్రి మృతికి కారకులైన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మొజ్తబా హెచ్చరించారు. ఇది దేశ ప్రజల డిమాండ్ అని, తన నాయకుడితో పాటు అమరులైన వారి తరఫున హంతకులపై ప్రతీకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే దాడిలో తీవ్రంగా గాయపడిన మొజ్తబా.. జులై 9న జరిగిన తన తండ్రి అంత్యక్రియలకు కూడా హాజరు కాలేకపోయారు. తనను లక్ష్యంగా చేసుకుంటే తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించిన నేపథ్యంలో మొజ్తబా ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బ్యారేజీ గేట్లు మూస్తే కూలిపోతాయి ::: ముఖ్యమంత్రి రేవంత్ హెచ్చరిక

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తికాకుండా గేట్లు మూసివేస్తే, వాటి మనుగడకే పెను ప్రమాదం వాటిల్లుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. బ్యారేజీల భద్రత విషయంలో నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులను తు.చ. తప్పకుండా పాటించడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి, కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డను వెన్నెముకగా, శ్రీపాద యల్లంపల్లిని గుండెకాయగా అభివర్ణించారు. మేడిగడ్డ నిర్మాణ సమయంలో ఎదురయ్యే సవాళ్లపై గత ప్రభుత్వ హయాంలోనే ఇంజనీర్లు హెచ్చరించినప్పటికీ, కొందరు అధికారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యారేజీల పునరుద్ధరణ కోసం జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ చేసిన సూచనలనే తమ ప్రభుత్వం పాటిస్తుందని, బీఆర్ఎస్ నేతలతో కూడిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదని తేల్చిచెప్పారు. "పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకుండా గేట్లు మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మాణాలు స్థిరంగా ఉన్నప్పుడే నీటి నిల్వ, పంపింగ్ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడానికి మేడిగడ్డలో కనీసం 5 టీఎంసీల నీటి నిల్వ అవసరమని, అయితే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిపుణుల సలహాల మేరకే తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, లోపభూయిష్టమైన ప్రణాళికల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి దాపురించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. భద్రాచలం వంటి ప్రాంతాలు ముంపునకు గురయ్యేలా నీటిని ఎత్తిపోసే ప్రసక్తే లేదని, ప్రజల భద్రతకు, ప్రభుత్వ వనరులకు నష్టం కలగకుండా ప్రాజెక్టును పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తు: సీఎం చంద్రబాబు

చంద్రబాబు గుర్తుచేశారు. అయితే, ప్రస్తుతం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆ విధానాలను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. "దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్ అని గురజాడ చెప్పిన మాటల్ని మరోసారి గుర్తు చేసుకోవాలి. జనాభా నియంత్రణ కాదు, జనాభా సంరక్షణ కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపడుతుంది. గతంలో మహిళల్లో అక్షరాస్యత పెరిగితే జనాభా నియంత్రణ సాధ్యమని భావించాం. 'ఒక్కరు ముద్దు, ఇద్దరితో సరి' వంటి ప్రచారాలు చేశాం. కానీ ఇప్పుడు రాష్ట్రంలో, దేశంలో ఫెర్టిలిటీ రేటు గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల్లో జనాభా తగ్గిపోతోందని, భారతదేశంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "అభివృద్ధి సంతులనం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకం. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతోంది. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 89 శాతం మందికి రెండో సంతానం లేదు. విశాఖ వంటి జిల్లాల్లో ఫెర్టిలిటీ రేటు చాలా తక్కువగా ఉంది. విస్తీర్ణంలో ఏపీ 7వ స్థానంలో ఉన్నా, జనసాంద్రతలో దిగువన ఉన్నాం. పిల్లలే మన రాష్ట్ర సంపద. వారితోనే ఆర్థిక ప్రగతి" అని ఆయన అన్నారు.

## సీఎం రేవంత్ ను కలిసిన ఎమిరేట్స్ విమాన సంస్థ వైస్ ప్రెసిడెంట్

### రేవంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహమ్మద్ సార్ధన్

**రాష్ట్రానికి ఎమిరేట్స్ సేవలను పెంచాలని కోరిన రేవంత్**

**రాష్ట్రానికి రెండు కొత్త విమానాశ్రాయాలు వస్తున్నాయని చెప్పిన సీఎం**

ప్రముఖ అంతర్జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్ధన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమిరేట్స్ వైమానిక సంస్థ 25వ వార్షికోత్సవాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఈ భేటీ జరిగింది. తెలంగాణలో రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణం జరగబోతోందని... రాష్ట్రానికి ఎమిరేట్స్ విమాన సర్వీసులను మరింత పెంచాలని ఈ సందర్భంగా సార్ధన్ ను రేవంత్ రెడ్డి కోరారు. దీంతో, హైదరాబాద్‌కు ఏ-380 విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఎమిరేట్స్ సంస్థ ఆసక్తి చూపించింది.

## తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఓయూలో మెగా జాబ్ మేళా

హైదరాబాద్ : జూలై 11; ( వాయిస్ టూడే): ఓస్మానియా యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TTPOA) ఆధ్వర్యంలో, జీవీకే ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాలో 9,000 మందికి పైగా విద్యార్థులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీటీపిఓఏ అధ్యక్షుడు డా. జైరాం, జీవీకే ఫౌండేషన్ డైరెక్టర్ డా. జీవీకే నాయకత్వం వహించారు.




నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ జాబ్ మేళా యువతకు ఒక అద్భుత వేదికగా నిలిచింది. ఈ మెగా జాబ్ మేళాలో 43 కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని, అభ్యర్థులను నేరుగా ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశాయి. మొత్తం 1,306 కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురాగా, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైన 26 మంది అభ్యర్థులకు ఇంజినీరింగ్ బ్లాక్ అసెంబ్లీ హాల్‌లో ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది.

ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ అర్హతలు కలిగిన వేలాది మంది యువతీ యువకులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వారి భవిష్యత్ కెరీర్‌కు ఈ కార్యక్రమం ఒక బలమైన పునాది వేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టీటీ పిఓఏ ప్రతినిధులు, జీవీకే విద్యాసంస్థల యాజమాన్యాలు, పరిశ్రమల ప్రతినిధులు, వాలంటీర్లు విశేష సహకారం అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సహకారం అందించిన డా. ఎం.జి.ఆర్ , డా. జి. వినోద్ కుమార్, గీత , శిబా, బాలరాజు, రాజు, డా. సుమన్, డా. మురళి, ఇతర అతిథులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "యువతకు ఉపాధి -- సమాజానికి అభివృద్ధి" అనే మహోన్నత లక్ష్యంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, వారి భవిష్యత్‌కు ఒక కొత్త దిశను చూపిన విజయవంతమైన కార్యక్రమంగా నిలిచింది.




## మహాదేవపురం డివిజన్‌లో రూ.37 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 11(వాయిస్ టుడే): గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్‌లో అంతర్గత రహదారుల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.37 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాదేవపురం డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేలా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుచ్చిరెడ్డి తో పాటు మహాదేవపురం జనరల్ సెక్రటరీ ప్రసాద్ దుగ్యాల, ఉపాధ్యక్షులు రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, దిలీప్ కుమార్, మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదగిరి చారి, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, రాము, అక్షర జ్యోతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మ, కాలనీవాసులు మరియు పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డివిజన్‌లో SIR ఓటర్ల ధృవీకరణ కార్యక్రమంలో పాల్గొన్న కావేటి నాగార్జున



కూకట్ పల్లి :జులై 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) ఓటర్ల ధృవీకరణ, అవగాహన కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లతో కలిసి 1, 2, 4, 7వ పోలింగ్ బూత్‌లలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ఓటర్లందరూ తమ సంబంధిత పోలింగ్ బూత్‌ల నుంచి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారమ్‌లను తీసుకుని, వాటిని పూర్తిగా మరియు సక్రమంగా నింపి, తమ ఓటు నమోదైన బూత్‌లోనే సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించి, నిర్ణీత గడువులోగా ఓటర్ల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఓటర్లను కోరారు.

## బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ శ్రీ చెరుకుపల్లి చంద్రా రెడ్డి 35వ వర్ధంతి



కుత్బుల్లాపూర్ జూలై 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ డివిజన్(గణేష్ నగర్ డివిజన్ )పరిధిలోని వాజపేయి నగర్ లో 131 కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 35 వ వర్ధంతి సందర్భంగా బస్తీ వాసులు,బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి వారి తండ్రి చెరుకుపల్లి చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్,శేఖర్ యాదవ్,వసంత్ కుమార్, నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,చిత్తారి,శ్రీను ముదిరాజ్,నందు గౌడ్,కూన శ్రావణ్ గౌడ్,బాసుపల్లి సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,సుధీర్ రెడ్డి,నాగదీప్ గౌడ్,మానస్ గౌడ్,ఆర్థిక్ యాదవ్,పృద్వి,అర్జున్ ముదిరాజ్, నాగరాజు, పాపయ్య దొర,రాజ్ కుమార్, మహేష్, శ్రవణ్, వర్మ,మూర్తి, ఈశ్వర్,శివ,గణపతి తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్స్‌లో వైభవంగా శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం

నాచారం (వాయిస్ టుడే): మల్లాపూర్‌లోని తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్స్‌లో శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరుమల వైఖానస ఆగమోక్త విధానంలో జరిగిన ఈ మహాయజ్ఞంలో ఐదుగురు వైఖానస ఆగమ పండితులు, శ్రీవారి పాదార్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులందరికీ సకల శుభాలు కలగాలని, సమస్త శత్రు నివారణ జరగాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వృద్ధి చెందాలని సంకల్పించి శ్రీ సుదర్శన నారసింహ అర్చన, మహాయజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వైఖానస ఆగమ పండితులు రొంపిచర్ల బట్టార్ శ్రీనివాస స్వామి మాట్లాడుతూ శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం నిర్వహించడం ద్వారా శ్రీమన్నారాయణుడు, శ్రీ సుదర్శనుని విశేష అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. ధర్మమార్గంలో నడిచే శక్తి, ఆధ్యాత్మిక చైతన్యం, సర్వమంగళాలు ప్రసాదించే విశిష్ట యజ్ఞంగా దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని వివరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి సుదర్శన మహామంత్ర పారాయణం చేశారు. వేదఘోషలు, మంత్రోచ్చారణల మధ్య సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చాక్నావాడీ నాలా నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### ఎం. నాగేందర్ గౌడ్, ఆర్వీ మహేందర్

హైదరాబాద్ : జులై 11(వాయిస్ టుడే): గోషామహల్ నియోజకవర్గంలోని చాక్నావాడీ ప్రాంతంలో కుంగిపోయిన నాలా నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేయాలని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పరిశీలకుడు ఎం. నాగేందర్ గౌడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్వీ మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు చాక్నావాడీ నాలాను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహిస్తూ, అధికారుల నిర్లక్ష్యం వల్లే నాలా కుంగిపోయిందని ఆరోపించారు. వెంటనే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగేందర్ గౌడ్, ఆర్వీ మహేందర్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చాక్నావాడీ నాలా




కుంగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ నాలా నిర్మాణ పనులను పట్టించుకోకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు.

నెలల తరబడి రహదారిని మూసివేయడంతో రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, స్థానిక ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి చాక్నావాడీ నాలా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక బస్తీవాసులు, చిన్న, మధ్యతరహా వ్యాపారులతో కలిసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేష్ ముదిరాజ్, కోరి శైలేష్, రమేష్ గుప్తా, మీసాల క్రాంతి, భారతి, అనిల్, విష్ణువర్ధన్, తెలంగాణ శేఖర్ చారి, సందీప్, అమర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఫ్) చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. సనది సోనీ - రూ . 60,000/- పెంతోట వెంకటేశ్వర్లు - రూ 37,500/-బొండాడ రాజు - రూ60,000/- మరోజు పద్మ - రూ 41,000/-, జులా స్రవంతి- రూ 60,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ........ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్, డీసీసీ సెక్రటరీ కమిటీ సభ్యులు ఎండి లాయక్, గణేష్, 285 డివిజన్ అధ్యక్షులు గడ్డం స్వాతిక రాజేందర్ రెడ్డి, 277 డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, 296 డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

కుత్బుల్లాపూర్ జులై 11( వాయిస్ టుడే): ఇటీవల వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్ లోని నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



## ఆధ్యాత్మికత, సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలు

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ జులై 11(వాయిస్ టుడే): 132 - జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్రాయి గ్రామానికి ఆధ్యాత్మిక రక్షణ కల్పించే పవిత్ర చిహ్నమని, గ్రామ ఐక్యతకు, శాంతి, సౌభాగ్యాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మన పూర్వీకుల సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని, సమాజంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పుతాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి మండి బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ మెయిన్ రోడ్ లో ఎస్ వి మండి బిర్యాని సెంటర్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. శనివారం జరిగిన ఎస్ వి మండి బిర్యాని ప్రారంభోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో యజమాన్యులు, నీల వెంకటేష్, మామిళ్ళ సాయి, మామిళ్ళ చందర్ గారు , ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్ , సుక్క జీవన్,రంగుల శేఖర్ ముదిరాజ్, బజార్ నవీన్ గౌడ్, బిట్కర్ శివ పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 12 జూలై 2026



## శ్రీ రంగనాయక స్వామి వారి సేవలో పాల్గొన్న రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి : జులై 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లిలోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, మహోత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలు, భక్తులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీ రంగనాయక స్వామిని ప్రార్థించారు. తదనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నసమారాధన (అన్నదాన) కార్యక్రమంలో పాల్గొని, ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించి సేవలో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, "అన్నదానం మహాదానం" అని పేర్కొన్నారు. భక్తులకు నిస్వార్థంగా సేవలందిస్తూ అన్నప్రసాద వితరణను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, స్థానిక ప్రముఖులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి..

### ఎమ్మెల్యే ముఠా గోపాల్..

ముషీరాబాద్, జూలై 11: వర్షాకాలం నేప థ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఈ మేరకు ముషీరాబాద్ డివిజన్లోని ప్రేయర్ పవర్ చర్చి ప్రాంగణంలో.. కిమ్స్ – సన్ షైన్ హాస్పి టల్ బేగంపేట్, సిస్టర్ ఎస్తేర్రాణి మెమోరియల్ ట్రస్టు సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు మానవతాదృక్పథంతో నాణ్యమైన వైద్యసేవలను ఉచితంగా అందించేలా కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ల బృందం 500 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ప్రేయర్ పవర్ చర్చి వ్యవ స్థాపకులు బ్రదర్ శ్యామ్ అబ్రహాం, బ్రెన్హాం, ఫుడ్ కార్పొరేష్ మాజీ ఛైర్మన్ రాజీవ్సాగర్, భారాస నేతలు ముఠా జైసింహ, టి.సోమసుందరం, ఆర్. మోజెస్, సాల్మన్రాజ్, స్థానిక నాయకులు ప్రసన్న రావు, ఇనోక్, అల్విన్, తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ మానవత్వం

### అనాథ మహిళకు ఆశ్రయం కల్పించిన పోలీసులు

సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న ఓ అనాథ మహిళకు చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) వి. రామకృష్ణ మానవత్వంతో స్పందించి ఆశ్రయం కల్పించారు. గాంధీ ఆసుపత్రికి వెళ్తున్న సమయంలో గాంధీ మెట్రో స్టేషన్ కింద ఫుట్‌పాత్‌పై రమాదేవి అనే మహిళ తీవ్ర గాయంతో పడిఉండటాన్ని గమనించిన ఇన్‌స్పెక్టర్ ఆమె పరిస్థితిని తెలుసుకున్నారు. భిక్షాటనతో జీవిస్తున్నానని, ఆశ్రయం కల్పించాలని ఆమె కోరడంతో వెంటనే ఎస్సై చంద్రయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పూస శ్రీనివాస్, రమణయ్య సహాయంతో ఆమెను బోయిగూడలోని మిషనరీస్ ఆఫ్ చారిటీ హోమ్‌కు సురక్షితంగా తరలించారు.

# 'సేవ్ నాంపల్లి క్యాంపస్' ఉద్యమం ఉధృతం..

## పదో రోజు వినూత్న నిరసన చేపట్టిన తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు

హైదరాబాద్: జులై 11(వాయిస్ టుడే): ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ వెళ్లకుండా పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేపట్టిన 'సేవ్ నాంపల్లి క్యాంపస్' ఉద్యమం పదో రోజుకు చేరుకుంది. శనివారం సెలవు దినమైనప్పటికీ ఉద్యమ ఉధృతి ఏమాత్రం తగ్గలేదు. జర్నలిజం, భాషాశాస్త్రం, జ్యోతిష్య విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో దీక్షలో పాల్గొని 'సేవ్ నాంపల్లి క్యాంపస్', 'తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్' అంటూ నినాదాలు చేశారు.

విద్యార్థులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తూ పాటలు పాడారు, వార్తలు చదివారు, కవితలు వినిపించారు. అంతేకాకుండా అక్కడే తాత్కాలిక స్టూడియోను ఏర్పాటు చేసి వార్తా బులెటిన్ తరహాలో యూనివర్సిటీలో కొనసాగుతున్న ఉద్యమాన్ని ప్రదర్శించడం ఆకట్టుకుంది. 'శనివారం ముఖ్యాంశాలు' పేరుతో ఉద్యమ విశేషాలను తెలియజేస్తూ నాంపల్లి క్యాంపస్ పరిరక్షణకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ షేక్ హసీనా మాట్లాడుతూ, రెండు దశాబ్దాలకు పైగా తెలుగు యూనివర్సిటీతో తనకు అనుబంధం ఉందని, యూనివర్సిటీని కాపాడుకునేందుకు విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని కోరారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని పేర్కొన్నారు. బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్‌లతో పాటు అవసరమైతే మరో క్యాంపస్ ఏర్పాటు చేసినా తప్పు లేదని, కానీ ఉన్న క్యాంపస్‌లను కోల్పోవడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సరస్వతీ దేవాలయంలాంటి తెలుగు యూనివర్సిటీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సరికాదని అభిప్రాయపడ్డారు. తెలుగు యూనివర్సిటీలో అధ్యాపకుడిగా పనిచేసిన జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ, 'ఆద్య కళ' సంస్థపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే తెలుగు యూనివర్సిటీ జోలికి రావద్దని కోరారు. విద్యార్థుల ఆందోళనను ప్రభుత్వం గౌరవించి నాంపల్లి క్యాంపస్‌ను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాషాశాస్త్రం, జ్యోతిష్య విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్‌డీ స్కాలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## తల్లిదండ్రులే తొలి ట్రాఫిక్ గురువులు

### ఆల్వాల్‌లో తల్లిదండ్రులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్డు భద్రతపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించి, పిల్లల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ అలవర్చే లక్ష్యంతో ఆల్వాల్‌లోని శ్రీనారాయణ విద్యా భవన్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాలు, ట్రాఫిక్--1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, మార్గదర్శకత్వంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. కిఅతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లతో డ్రైవింగ్ చేయించడం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అలాగే హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నళ్ల పాటింపు, లేన్ క్రమశిక్షణతో పాటు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిన అధికారులు, చట్టబద్ధమైన వయస్సు రాకముందే పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులే పిల్లలకు తొలి ట్రాఫిక్ గురువులని, వారు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరిస్తారని వివరించారు. "ట్రాఫిక్ క్రమశిక్షణ ఇంటి నుంచే ప్రారంభమవుతుంది", "హెల్మెట్--సీటు బెల్ట్ కుటుంబ భద్రతకు రక్షణ కవచం", "బాధ్యతాయుతమైన తల్లిదండ్రులే బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దగలరు" అనే సందేశాలను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, సంస్థ అధ్యక్షుడు పి.బి. రవీంద్రనాథన్, జనరల్ సెక్రటరీ ఒ కరస్పాండెంట్ ఎం. పద్మనాభన్, ఎడ్యుకేషనల్ సెక్రటరీ రీనా విజయచంద్రన్, ప్రిన్సిపాల్ కె.వి. రాఘవాచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెట్టుగూడలో బ్లేడ్ దాడి కేసు ఛేదించిన చిలకలగూడ పోలీసులు

### ఇద్దరు నిందితుల అరెస్ట్





సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మెట్టుగూడలో యువకుడిపై బ్లేడ్‌తో దాడి చేసిన ఇద్దరు నిందితులను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడు రేపాక మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, జూలై 9న మెట్టుగూడ ఆలుగడ్డబావి కూరగాయల మార్కెట్ సమీపంలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు బాధితుడితో గొడవకు దిగారు. వారిలో ఒకరు చేతులతో దాడి చేయగా, మరొకరు బ్లేడ్‌తో ఎడమ భుజంపై దాడి చేసి గాయపరిచారు. అనంతరం ఇద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు. అరెస్టు చేసిన నిందితులు ఆంద్రూ మాథ్యూ (19), సుంకిపాక బాల వంశీ (28)గా పోలీసులు గుర్తించారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. గతంలో కూడా నేరాలకు పాల్పడిన వీరు, మెట్టుగూడ ప్రాంతంలో తిరిగి తమ ఆధిపత్యాన్ని చాటుకుని ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలనే ఉద్దేశంతో ఈ దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

## మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి సేవలు చిరస్మరణీయం

### :- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నిస్వార్థ ప్రజాసేవకుడు కొమ్మిడి నర్సింహారెడ్డి (83) మృతి పట్ల భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపానని వ్యక్తపరిచారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# పునరావాసం, నష్టపరిహారంపై స్పష్టత తర్వాతే మూసీ ప్రాజెక్టు చేపట్టాలి

### టీఆర్‌ఎల్‌డీ రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఈటల రాజేందర్, నిపుణుల అభిప్రాయం

సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును నిర్వాసితులకు న్యాయం, సరైన పునరావాసం, తగిన నష్టపరిహారంపై స్పష్టత వచ్చిన తర్వాతే అమలు చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు, నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ హోటల్ సెంట్రల్ కోర్ట్‌లో టీఆర్‌ఎల్‌డీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మూసీ ప్రాజెక్టుపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సమావేశానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ తదితరులు హాజరై మాట్లాడారు. భారీ వ్యయంతో ప్రాజెక్టును చేపట్టే ముందు ప్రజాభిప్రాయం, పబ్లిక్ హియరింగ్, డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్), నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు కోరారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మూసీ కాలుష్య నివారణకు పారిశ్రామిక వ్యర్థాల నియంత్రణ, డ్రైనేజీ ప్రవాహాన్ని అడ్డుకోవడం, మరిన్ని ఎస్టీపీలు ఏర్పాటు చేయడం, క్యాచ్‌మెంట్ ప్రాంతాల పునరుద్ధరణ, నిర్వాసితులకు గౌరవప్రదమైన పునరావాసం కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మూసీ బాధితులకు న్యాయం చేసిన తర్వాతే ప్రభుత్వం మూసీ, హైడ్రా వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సమావేశంలో నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలను సమగ్ర నివేదికగా రూపొందించి ముఖ్యమంత్రికి అందజేస్తామని టీఆర్‌ఎల్‌డీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, నిపుణులు, సామాజికవేత్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, టీఆర్‌ఎల్‌డీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,**

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే.. బీర్ల ఐలయ్య,**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు (పాలక మండలి) ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన మన్నె సత్యనారాయణరెడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు..వారితో పాటు నామినేటెడ్ సభ్యులుగా నియమితులైన కొణిదెల సురేఖ, జి. వినోద్ వెంకటస్వామి, చిలప్పగారి విజయరాజం, విజయేందర్ తుల్ల, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గుండు మల్లయ్య, స్వాతి కంతమనేని,ఎం. రాఘవేంద్ర రావు, డి. లక్ష్మినారాయణ నాయక్‌లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.దేశ విదేశాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన వసతులు, పారదర్శకమైన పరిపాలన, సత్వర సేవలు అందించేందుకు నూతన పాలక మండలి సమిష్టిగా, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యాల విస్తరణ, పరిశుభ్రత, తాగునీరు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, అన్నదాన సేవలు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, యాదాద్రి క్షేత్రాన్ని దేశంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ), ఆలయ ప్రధాన అర్చకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లికొసమెరుపులి:- తెలంగాణ రాష్ట్రంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నియమించబడిన బోర్డు కమిటీ మెంబర్లు శనివారంరోజు ప్రమాణ శ్రీకారం చేశారు. కనీసం ఈ బోర్డు నెంబర్ల నియామకములో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కరికి కూడా బోర్డు మెంబర్లుగా అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లా మంత్రులు. ఎమ్మెల్యేలు..ఎంపీలు.. నాయకులు ఎంతో నిరుత్సాహంగా ఉండడం గమనార్హం. బోర్డు కమిటీ నియామక ప్రమాణ స్వీకారోత్సవంలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మాత్రమే ముఖ్య అతిథులుగా ఆహ్వానం.. ఉండగా.. జిల్లా మంత్రులకు.. ఎంపీలకు.. ఎమ్మెల్యేలకు.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రక్కనగల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి.. కూడా ఆహ్వానం ఉండకపోవడం ఉమ్మడి నల్గొండ జిల్లాలో చర్చ నియాంశంగా మారింది. జిల్లాలోని మునుగోడు ప్రాంతానికి చెందిన హైదరాబాదులో నివాసముండే... ముక్కు మొహం లేని ఓ వ్యక్తికి ఆలయ కమిటీ మెంబర్ గా ఇవ్వడం... అక్కడ ఎమ్మెల్యేకు నేటి వరకు తెలియకపోవడం శోచనీయం.. ఆలయ బోర్డు కమిటీ నెంబర్ల నియామకములో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలయ కమిటీలో అవకాశం కల్పించకపోవడంతో మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక నాయకులు మల్లా గుల్లాలు పడుతున్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



హైదరాబాద్, జూలై 11 (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షాన్ని, రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఆ స్థాయికి తగిన విధంగా మాట్లాడాల్సి ఉండగా, మీడియా ప్రతినిధులతో బాధ్యతారహితంగా వ్యవహరించడం శోచనీయమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హోం శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని రవిచంద్ర ఆరోపించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలిసిపోకుండా కన్నేపల్లి పంపుల ద్వారా ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి టి. హరీష్ రావు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించకుండా ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు. రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, బీఆర్ఎస్ నాయకులు, రిటైర్డ్ ఇంజనీర్లను అవమానించడం మానుకోవాలని ఆయన సూచించారు. రైతులు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను వెంటనే ఎత్తిపోసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిను డిమాండ్ చేశారు.



# బి ఏ ఆర్ సి శాస్త్రవేత్తగా ఎంపికైన పులబోయిన సాయి ప్రసాద్‌కు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘన సన్మానం

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన పులబోయిన సాయి ప్రసాద్ (తల్లిదండ్రులు పులబోయిన రవి, రామ) భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన లిలి భాభా అణు పరిశోధన కేంద్రం ( బి ఏ ఆర్ సి.. బాబా ఆటోమిక్ రీసర్చ్ సెంటర్)లిలో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కఠినమైన ఎంపిక ప్రక్రియలో కేవలం 48 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయి ప్రసాద్ స్థానం దక్కించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని బీర్ల ఐలయ్య అన్నారు. సాధారణ రైతు కూలీ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచిన సాయి ప్రసాద్ విజయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య సాయి ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో దేశ శాస్త్రసాంకేతిక రంగంలో మరిన్ని విజయాలు సాధించి మన ప్రాంతానికి తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు..సాయి ప్రసాద్ తల్లిదండ్రులు పులబోయిన రవి, రామ వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ కుటుంబ పోషణ కోసం ముంబైకి వలస వెళ్లి తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించారు. ముగ్గురు సంతానంలో సాయి ప్రసాద్ చిన్నవాడు. ఒక అన్న, ఒక అక్క ఉన్నారు. తల్లిదండ్రుల కష్టం, తన పట్టుదల, నిరంతర శ్రమతో అత్యంత ప్రతిష్టాత్మకమైన బి ఏ ఆర్ సి లో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సాయి ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

# వంగపల్లి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**రూ.224 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-- సభలో పాల్గొననున్న మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే లు**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి గ్రామంలో రేపు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించిన బీర్ల అయిలయ్య, రేపు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఏ ఎం ) పథకం కింద ఆలేరు నియోజకవర్గంలో సుమారు రూ.224 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు వంగపల్లి గ్రామంలో ఘనంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, హాజరుకానున్నట్లు వెల్లడించారు. అలాగే, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ( పి ఏ సి ఎస్ ) నూతన చైర్మన్లు, డైరెక్టర్లను ఇదే వేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు..రూ.224 కోట్లతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులు:

ఆలేరు -- జీడికల్ రహదారి : రూ.17 కోట్లు..జీడికల్ -- గుండాల -- మోత్కూర్ రహదారి : రూ.35 కోట్లు..వంగపల్లి..ఖప్రాయిపల్లి రహదారి : రూ.90 కోట్లు..ఆలేరు -- జగదేవ్‌పూర్ (చల్లూరు, ఇబ్రహీంపూర్ మీదుగా) : రూ.61 కోట్లు..తుర్కపల్లి -- రంగపూర్ (మాదాపూర్, చీకటిమామిడి మీదుగా) : రూ.20.60 కోట్లు..ఈ రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి పైలాన్‌ను మంత్రులు ప్రారంభించనున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో,రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం తో, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ,రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ ప్రాజెక్టులు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించగలరని, వ్యాపార, పారిశ్రామిక కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు.రేపు నిర్వహించనున్న ఈ చారిత్రాత్మక బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పి ఏ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతులు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీర్ల అయిలయ్య విజ్ఞప్తి చేశారు.



# తార్నాకలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్లో చేనేత హస్తకళా ప్రదర్శన



నాచారం (వాయిస్ టుడే): నగర ప్రజలకు ఫ్యాషన్ వస్త్రాలను ఒకే వేదికపై అందించేందుకు కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ఈ నెల 29 వరకు కొనసాగుతుంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పోచంపల్లి చీరలు, బెడ్ షీట్స్, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని చీరలు, రాజస్థానీ కోటా చీరలు, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరలు, కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చెకెన్ వర్క్ కుర్తిస్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తిరోక్స్ వస్త్రాలు ఎగ్జిబిషన్లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ నిర్వహాకులు వికాస్ జైన్ సోమవారం తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న సిల్క్ వస్త్ర ఉత్పత్తి కేంద్రాలకు చెందిన కార్మికులు, హస్త కళాకారులు నేరుగా ఈ ఎగ్జిబిషన్ ద్వారా తమ ఉత్ప త్తులను అమ్ముకోవడం జరుగుతుందన్నారు. సమ్మర్ కలెక్షన్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ చేనేత హస్తకళా ప్రదర్శనకు గత నెల రోజులుగా ఎగ్జిబిషన్ కు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ చేనేత హస్త కళా ప్రదర్శన ఈ నెల 29 వరకు తార్నాకలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్లో కొనసాగు తుందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని చేనేత హస్త కళలను మరింత ప్రోత్సహించాలని కోరారు.



# తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించండి

**జీవో నెంబర్ 631 ప్రకారం న్యాయం చేయాలి**

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**

నాచారం (వాయిస్ టుడే): జీవో నెంబర్ 631 ప్రకారం తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. శనివారం సెక్రటేరియట్ వద్ద ఉన్న ఉద్యమకారుల దీపం కార్యాలయంలో గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు, ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు రాజకీయ జేఏసీ తోపాటు వివిధ రాజకీయ పార్టీలతో కలిసి ఎరుకల కులస్తులు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెగించి వంట వార్పు, మిలియన్ మార్చ్, ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు అరెస్టులకు గురయ్యామని తెలిపారు. సాధించిన తెలంగాణలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎరుకల ఉద్యమకారులను గుర్తించలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన మాకు న్యాయం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించడం కోసం కమిటీ వేయడానికి స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూతాడి రవికుమార్, కోనేటి నరసింహ, కూతాడి సాయి, సుధాకర్, రవి పాల్గొన్నారు.



# ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే..

**ఒక గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది.**

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

నాచారం (వాయిస్ టుడే): సనాతన ధర్మం ప్రకారం ఆదరించి అభిమానించే గుణం కేవలం భారతీయులకు మాత్రమే ఉందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. ఇలాంటి భారతదేశంలో పుట్టడం భారతీయుల అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. శనివారం భద్రాది లోని శ్రీరామచంద్రుని కుందారం గణేష్ చారి తన కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఒక్క గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం భద్రాది శ్రీ రామచంద్ర స్వామి సన్నిధి అని అన్నారు. యుగయుగాలకు మానవులకు ఆదర్శం శ్రీరామచంద్రుడు అని పేర్కొన్నారు. భారతదేశంలో సనాతన ధర్మాన్ని అభివృద్ధి పరుస్తూ దేవాలయాలను దర్శిస్తూ హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సాయి కృష్ణ, జ్ఞానోదర, బ్రహ్మచారి, ఉమాదేవి, శ్రీకాంత్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
ఆదివారం 12 జూలై 2026

## సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ కన్నుమూత



బోయినపల్లి జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ శనివారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణం పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం సాయంత్రం సుమారు 5:30 గంటలకు ఆయన కు కరీంనగర్‌లోనీ ఓ ఆసుపత్రి లో చికిత్స చేస్తుండగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.నిర్భయంగా, నిష్పాక్షికంగా వార్తలను ప్రజలకు అందించడంలో గజ్జెల శ్రీనివాస్ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పేర్కొంటూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.గజ్జెల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థించారు.జర్నలిస్ట్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.శ్రీనివాస్ కు భార్య అమృత, కూతుర్లు భార్గవి 16 సాయి శరణ్య 12 కుమారుడు సృజన్ 7 లు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసిన స్తంభం పల్లి సర్పంచ్ బొంగాని అశోక్

### నిధుల విడుదలపై కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

బోయినపల్లి జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : గంజివాగు హైలేవల్ వంతెన వద్ద సి సి రోడ్డు నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు ఇప్పించినందుకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు స్తంభంపల్లి సర్పంచ్ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మన బోయిన సువిన్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసి అసంపూర్తి గా వున్న ా జ (మాల) కమ్యూనిటీ భవనము మరియు గౌడ కమ్యూనిటీ భవనము కోసం నిధులు మంజూరు ఇప్పించవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య సాధ్యమైనంత వరకు పెంచి ఇప్పించమని కోరడం జరిగింది. అందుకు శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్తంభంపల్లి గ్రామ ప్రజల తరఫున మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం తరపున సత్యంకు ధన్యవాదాలు తెలిపారు.



## పేద యువతి వివాహానికి అండగా నిలిచిన తూడి లచ్చన్న

బోయినపల్లి జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : పేదింటి ఆడబిడ్డ వివాహానికి సామాజిక వేత్త తూడి లచ్చన్న అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. బోయి నిపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మల్యాల వెన్నెల (తండ్రి శంకర్) వివాహం నిశ్చయమైంది. అయితే అమ్మాయి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండట ంతో పాటు, వెన్నెల తండ్రి గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. కనీసం నివా సానికి సొంత ఇల్లు కూడా లేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం విషయం తూడి లచ్చన్న దృష్టికి వచ్చింది. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన తూడి లచ్చన్న తనవంతు సహాయంగా వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను అందించారు. పేద కుటుంబా నికి అండగా నిలిచి వివాహ వేడుకకు సహాయం చేయడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం గొప్ప సేవా భావమని, తూడి లచ్చన్న చేస్తు న్న సామాజిక సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమెరిశెట్టి గంగయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

**శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి నగదు అందజేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినపల్లి జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయులు గజ్జల శ్రీనివాస్ శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. గజ్జెల శ్రీనివాస్ గుండెపోటుతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని రాత్రి పది గంటలకు భౌతిక కాయన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల నిమిత్తం పదివేల (10000/-) రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మన బోయిన సువిన్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సర్పంచ్ లు నల్లమోహన్, ఏనుగుల కనకయ్య, నాయకులు పెంచాలా మహేష్,వన్నెల రమణారెడ్డి, సంభ లక్ష్మీ రాజం, కొప్పుల నగేష్, తదితరులు ఉన్నారు.



# రామమందిరంలో చోరీలకు నిరసనగా "వీహెచ్" మౌనదీక్ష

## సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి,ఆది



ఇల్లంతకుంట, జూలై11(వాయిస్ టుడే): అయోధ్య రామమందిరం విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యవహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు మౌన దీక్ష చేపట్టారు. ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వీహెచ్ మౌన దీక్షకు పూనుకోగా, ఆయన దీక్షకు మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా కావడం,భక్తితో ఇచ్చిన కానుకలను దొంగిలించడం వల్ల భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్ని విమర్శించారు. రామనామాన్ని నిత్యం స్మరించే కమలనాథులు రామ మందిరంలో జరిగిన చోరీలపై చోద్యం చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.రామ మందిరం అనేది కోట్లాది హిందువుల ఆత్మగౌరవానికి, విశ్వాసానికి సంబంధించిన అంశమని, అలాంటి పవిత్ర కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతిని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం దాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మతాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని,మతం పేరుతో జరిగే దోపిడీని, మోసాన్ని కాంగ్రెస్ పార్టీసహించబోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. రాముడి పేరును రాజకీయాలకు, దోపిడీకి ఉపయోగించడం కమలనాథులకు క్షంతవ్యం కాదని ఆయన పేర్కొన్నారు.కేంద్రం వెంటనే స్పందించి విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాముడు సత్యానికి,ధర్మానికి ప్రతీక అని, ఆయన పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరని స్పష్టం చేశారు.ఈ దీక్ష ద్వారా కేంద్రానికి కనువిప్పు కలిగించాలన్నదే తమ ఉద్దేశం అని అన్నారు.కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రమైనదిగా భావించే అయోధ్య రామమందిరంలో నిధుల చౌర్యం వ్యవహారం భక్తులను కలవరపర్చిందన్నారు.ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ 2024 జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభం కాగా,కేవలం రెండున్నర ఏళ్లలోనే ఈ విధమైన ఘటనలు చోటుచేసుకోవడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దోషులకు శిక్ష పడాల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు పూట్కూరి వెంకటరమణారెడ్డి,గడ్డం నర్సయ్య, అలువాల కోటి,పసుల వెంకటి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,సింగిల్ విండో చైర్మన్లు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు**

**దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు జిల్లాలో అట్టహాసంగా జరిగాయి.సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని,బీజేపీ శ్రేణులు సంబరాలను ఒక పండుగలా నిర్వహించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజును కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా,రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు,మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలతో కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.వీణవంక బిజెపి మండల శాఖలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 1000 మొక్కలను నాటి వినూత్న రీతిలో పుట్టినరోజును జరుపుకున్నారు.బిజెపి జిల్లా శాఖ, మేయర్,డిప్యూటీ మేయర్,బిజెపి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద 54 కిలోల కేక్ కట్ చేసి, సంజయ్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.వివిధ దేవాలయాల్లో బండి సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు బండి సంజయ్ అందుబాటులోఉండటం,వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడమే ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మేయర్ కోలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర నిధుల సమీకరణలో బండి సంజయ్ చూపిస్తున్న చొరవ వల్లనే కరీంనగర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందనిప్రశంసించారు. స్మార్ట్ సిటీ,అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్ ల విషయంలో ఆయన కృషి ఎంతో ఉందని,నగర అభివృద్ధిలో ఆయన మార్గదర్శకత్వం కీలకమని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే 'ప్రజానేత'బండి సంజయ్ కు వెలువలా శుభాకాంక్షలు తెలియజేశారు.కరీంనగర్ జిల్లా బీజేపీ శ్రేణులు తమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు.

## టీచర్ల సెలవుతో అటెండర్ పాఠాలు చెప్పడం దురదృష్టకరం

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**సి వై స్ స్ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 11: నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని అంతర్ని ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేసారి సెలవులో ఉండటంతో విద్యార్థులకు అటెండర్ పాఠాలు బోధించిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోందని చాత్రాయువ సంఘర్ష సమితి (సి వై స్ స్) నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాల్సిన సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులు సెలవులో ఉంటే ప్రత్యామ్నాయంగా వెంటనే ఇతర ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందన్నారు. అటెండర్‌తో విద్యార్థులకు పాఠాలు చెప్పించడం విద్యా ప్రమాణాలను దెబ్బతీసే చర్య అని దుయ్యబట్టారు .

ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, కుబీర్ మండలం లో ఉపాధ్యాయులు పాఠశాలకు రాకున్నా వచ్చి ఏఫరేఎస్ తీసుకొని సొంత పనులకోసం తిరుగుతున్నా విద్యార్థుల భవిష్యత్తుతో చలగాట మాడుతున్న మండల విద్యాధికారి తనకేం పట్టనట్టుండడం దురదృష్ఠకరం.బడికి పోనీ బడిపంతుల్ల వ్యవహారం గత దశాబ్ద కాలంగా కుబీర్ మండలం లో యదేచ్చగా కొనసాగుతున్న నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరించడం కుబీర్ మండల అధికారులకు పరిపాటయిపొయింది.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాల పై పర్యవేక్షణ పటిష్టం చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యతో రాజీ పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే సి వై స్ స్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని శీతల్కర్ అరవింద్ హెచ్చరించారు.

# అంగన్వాడీలతో వెట్టి చాకిరీ సరికాదు

**సమస్యల పరిష్కారానికై పాదయాత్ర.**

**ఎఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**



(భద్రాచలం, జూలై 11 ) చాలీచాలని వేతనాలతో బతుకుబండి లాగుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై పనుల భారం మోపుతూ ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించడం దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు గోనె మనణి తో కలిసి నరాటి ప్రసాద్ మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమంలో కీలక భూమిక పోషిస్తున్న అంగన్వాడీలను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే అదనపు విధుల పేరుతో వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికార యంత్రాంగం నిర్వాకంతో అంగన్వాడీ వ్యవస్థ క్రమంగా కుప్పకూలుతోందని ఆరోపించారు. కనీస సౌకర్యాలు, అవసరమైన వనరులు సమకూర్చకుండా కేంద్రాలను గాలికొదిలేసి, మరోవైపు అంగన్వాడీలపై పనుల భారం మోపడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అనేక అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పడే ప్రమాదం ఉందనిఅయన హెచ్చరించారు.

అంగన్వాడీ టీచర్లకు బీఎల్ఓ విధులు అప్పగించడం కేంద్రాల నిర్వహణను పూర్తిగా దెబ్బతీస్తోందన్నారు. ఓటరు జాబితాల సవరణ, ఇంటింటి సర్వేల పేరుతో వారిని వీధుల వెంట తిప్పుతూ అసలు బాధ్యతలకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు మూతపడితే చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన సేవలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంగన్వాడీలను బీఎల్ఓ విధుల నుంచి తక్షణమే మినహాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ అంగన్వాడీలకు హామీల వర్షం కురిపించిన పాలకులు అధికారంలోకి వచ్చాక వారి గోడును పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. అంగన్వాడీలకు గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించి పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, నెలకు 18 వేల వేతనం అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం చెవికెక్కించేలా నేటి నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పడుతున్న కష్టాలను ప్రజల ముందుంచి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామన్నారు. అంగన్వాడీల సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లపై స్పందించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే అంగన్వాడీల ఆగ్రహం ఉద్యమ ఉప్పెనగా మారుతుందని, రాష్ట్రవ్యాప్తంగా బలమైన పోరాటాలకు సిద్ధమవుతామని నరాటి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవి కుమార్, వేల్పుల మల్లికార్జున్, మండల రాజు, రత్నకుమారి చిన్నారి, కంభం మెట్టు శ్రీనివాస్ మా రెడ్డి శివాజీ ఎస్వీఎస్ నాయుడు మీసాల భాస్కరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు మహేష్,గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు పాల్గొన్నారు.

# సిపిఎస్ (CPS) రద్దుకై జన జాగరణ యాత్ర

## పాత పెన్షన్ విధానం కోసం ఎమ్మెల్యేకు వినతి



భద్రాచలం, జూలై 11: తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (TS - CPSEU) ఆధ్వర్యంలో సిపిఎస్ (CPS) రద్దు ను కోరుతూ శనివారం జన జాగరణ యాత్ర ప్రారంభించారు. భద్రాద్రి శ్రీ సీతారామ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ జాగరణ యాత్ర ను ప్రారంభించారు. ఆగస్ట్ 23 న జరగనున్న ఛలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆలయ ఉత్తర ద్వారం నుండి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ బైక్ ర్యాలీ ని యాత్ర బస్సుతో కలిసి నిర్వహించారు. శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కు వినతి పత్రం సమర్పించారు. సిపీఎస్ విధానంలో ని సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ ఎమ్మెల్యే కి వివరించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (OPS) పునరుద్ధరించాలని కోరుతూ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాగు నాయక్, సురేష్ , మల్లికార్జున్, వెంకటేష్, మహాదేవ్ లు , చంద్రకాంత్, రాఘవేంద్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల సమక్షంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం స్థితప్రజ్ఞ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాజస్థాన్, చతిస్గఢ్ ,ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. “రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి, రాష్ట్రంలోని 2.6 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల భవిష్యత్తుకు భరోసానిస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.” అని డిమాండ్ చేశారు.

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ**

సిపీఎస్ సంఘ వినతిపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంతా తమ కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ అయిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా, మీ అందరి తరపున ముఖ్యమంత్రి దృష్టి కి వినతిని తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు వేముల కామేశ్వరరావు, ఝా-జూఝాఝుఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగునాయక్, సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, , జిల్లా నాయకులు రామకృష్ణ పూర్ణ, శ్రీను రఘురాం తెల్లం శ్రీనివాస్, పాల్గొన్నారు.



## ఆర్టీసీ ‘హైర్’ బస్సు డ్రైవర్‌పై దాడి

### గుడివాడ డిపో పరిధిలో 43 బస్సులు బంద్

### ఉంగుటూరు పోలీస్ స్టేషన్, డిపో ఎదుట డ్రైవర్ల నిరసన

### ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గుడివాడ-విజయవాడ రూట్‌లో నడుస్తున్న ఆర్టీసీ హైర్ (అద్దె) బస్సు డ్రైవర్‌పై జరిగిన దాడికి నిరసనగా గుడివాడ డిపో పరిధిలోని హైర్ బస్సు కార్మికులు శనివారం మెరుపు సమ్మెకు దిగారు. డిపో పరిధిలోని దాదాపు 43 బస్సులను నిలిపివేసి, గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఉంగుటూరు పోలీస్ స్టేషన్ మరియు గుడివాడ ఆర్టీసీ డిపో ఎదుట భారీ నిరసన చేపట్టారు. బస్సుల నిలిపివేతతో జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, నిత్యం ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బాధిత హైర్ బస్సు డ్రైవర్ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం... కానూరు వద్ద ఒక యువకుడు బస్సు ఆపాల్సిందిగా కోరాడు. అయితే బస్సులో ప్రయాణికులు నిండుగా ఉండటంతో (ఖాళీ లేకపోవడంతో) డ్రైవర్ బస్సును కొంత దూరం ముందుకు తీసుకెళ్లి ఆపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు యువకుడు డ్రైవర్‌ను దుర్భాషలాడాడు. ఆ తర్వాత, బస్సు మార్గమధ్యలో మానికొండ వద్దకు చేరుకునేసరికి, సదరు యువకుడు ఇచ్చిన సమాచారంతో అతని కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకున్నారు. బస్సును చుట్టుముట్టి డ్రైవర్ దుర్గారావుపై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు.

ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గుడివాడ డిపో హైర్ బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలంటూ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు ఆందోళన చేస్తున్న కార్మికులతో చర్చలు జరిపారు. అయితే, డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు, తమకు రక్షణ కల్పించే వరకు ఆందోళన విరమించేది లేదని కార్మికులు స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సీఐటీయూ నేత ఆర్.సి.పి. రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “రాష్ట్రంలో ‘స్త్రీ శక్తి’ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పరిమితికి మించిపోయింది. బస్సులో కెపాసిటీ లేక డ్రైవర్లు బస్సులు ఆపలేకపోతుంటే, పలుచోట్ల ప్రయాణికులు డ్రైవర్లపై దాడులకు తెగబడుతున్నారు. రోజుకు కేవలం రూ. 1,000 వేతనంతో పనిచేసే హైర్ బస్సు డ్రైవర్లకు రక్షణ కరువైంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి డ్రైవర్లపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. హైర్ బస్సు కార్మికులకు పూర్తి రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు నేతలు, కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## పాఠశాల భవనం లేక దళిత విద్యార్థుల విలవిల

**అధికారులు, రాజకీయ నాయకుల నిర్లక్ష్యంపై మాజీ సర్పంచ్ కంచర్ల చిన్నా ఆగ్రహం**



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండల పరిధిలోని అజ్జంపూడి గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కు శాశ్వత భవనం లేకపోవడంతో నిరుపేద దళిత విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, పరిష్కారం కేవలం కాగితాలకే పరిమితమైందని గ్రామ మాజీ సర్పంచ్ కంచర్ల చిన్నా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు కావలసిన భవనం, కనీస మౌలిక వసతుల ఏర్పాటు కోసం గ్రామపంచాయతీ బోర్డు ప్రత్యేకంగా తీర్మానం చేసి, ప్రభుత్వానికి సంబంధించిన 73వ నంబర్ రెవెన్యూ ప్లాటు వివరాలను రాతపూర్వకంగా అధికారులకు సమర్పించినా ఇంతవరకు ఎలాంటి చొరవ తీసుకోకపోవడం దారుణమన్నారు. అధికారుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఇద్దరు ఉపాధ్యాయులు, దళిత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరికీ పట్టనట్లు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, రెవెన్యూ శాఖకు చెందిన 73వ ప్లాటును ఆక్రమించుకున్న వారి నుండి తక్షణమే ఖాళీ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ స్థలంలో త్వరితగతిన స్కూల్ భవన నిర్మాణం చేపట్టి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలని సోషల్ మీడియా గ్రూపుల ద్వారా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కృష్ణా జిల్లా జట్లు పయనం

**క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అధ్యక్షుడు స్టాలిన్**

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో జులై 11, 12 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనేందుకు కృష్ణా జిల్లా జట్లు సిద్ధమయ్యాయి. ఈ పోటీలలో ప్రతిభ చాటేందుకు జిల్లా క్రీడాకారుల బృందం శుక్రవారం రాత్రి గన్నవరం నుండి కడపకు పయనమైంది. ప్రయాణానికి ముందు క్రీడాకారులకు అవసరమైన వసతులు, ఏర్పాట్లను అసోసియేషన్ ప్రతినిధులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణా జిల్లా క్రీడా సంఘం అధ్యక్షులు స్టాలిన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీలకు వెళ్తున్న క్రీడాకారులందరికీ ఆయన చేతుల మీదుగా ఉచిత క్రీడా దుస్తులను (జెర్సీలను) పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి, మైదానంలో ఉత్తమ ప్రతిభను కనబరచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలో కృష్ణా జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేసి, విజేతలుగా తిరిగిరావాలని క్రీడాకారులను ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్టమొదటి అంతర్జాతీయ క్రీడాకారుడిగా గుర్తింపు పొందిన విజయ్ గోగులమూడి పాల్గొని ఆటగాళ్లకు దిశా నిర్దేశం చేశారు. అంతర్జాతీయ స్థాయి అనుభవాలను పంచుకుంటూ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) సాంబశివరావుతో పాటు పలువురు క్రీడా ప్రేమికులు, కోచ్‌లు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఏకైక మార్గం ‘మావిగన్’ విజన్

## వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని రవి వెల్లడి



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రగతిలో ‘మావిగన్’ అత్యంత కీలకమైనదని, ఐదు కోట్ల మంది ఆంధ్రులకు ఆమోదయోగ్యమైన అద్భుత వ్యూహమని వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగాని రవి స్పష్టం చేశారు. శనివారం గన్నవరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రాఫిక్స్ చూపించి ప్రజలను భ్రమల్లో ముంచడం చంద్రబాబు నాయుడి నైజమైతే, కంటికి కనిపిస్తున్న సహజ వనరులను సమర్థవంతంగా వాడుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి అసలైన విజన్ అని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెట్టే పెట్టుబడులు, ఖర్చులు అన్నీ ఈ ప్రాంతంలోనే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**‘మావిగన్’ అంటే ఏమిటి?**
**దాని వెనుక ఉన్న అసలైన వ్యూహం**

మచిలీపట్నం: ఇది రాష్ట్రానికి ప్రధాన పారిశ్రామిక, ఎగుమతి కేంద్రం. ఇక్కడ అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమవుతున్న పోర్టు ద్వారా సముద్ర మార్గ రవాణాను పటిష్టం చేసి, బ్లూ ఎకానమీని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మార్చడం దీని లక్ష్యం.

విజయవాడ: ఇది రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న కీలకమైన వాణిజ్య, సేవా రంగ కేంద్రం. విజయవాడకు ఉన్న వ్యాపార సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లి ఆర్థిక వృద్ధిని సాధించడం దీని ఉద్దేశం.

గన్నవరం: ఇది ఐటీ, విమానయాన, లాజిస్టిక్స్ కేంద్రం. అంతర్జాతీయ విమానాశ్రయ కనెక్టివిటీతో పాటు ఇండస్ట్రియల్ కారిడార్‌ను బృహత్తరంగా అభివృద్ధి చేయడం దీని వ్యూహం.

గుంటూరు / జాతీయ రహదారి కారిడార్: ఇది వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, టెక్స్‌టైల్ మరియు విద్యా హబ్‌గా ప్రగతి సాధించే ప్రాంతం.

‘మావిగన్’ విజన్‌లోని లిముఖ్యమైన వాస్తవాలు -- బలాలు:

అమరావతిలో అడవిని నరికి, శ్మశానాలు, వాగుల వెంబడి కొత్తగా రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లైన్ల కోసమే దాదాపు రూ. 50 వేల కోట్లు అప్పులు ఓఝఅ చేయాల్సి ఉంటుంది. కానీ ‘మావిగన్’ పరిధిలో ఇప్పటికే 6 లైన్ల జాతీయ రహదారులు, దేశంలోనే అతిపెద్ద విజయవాడ రైల్వే జంక్షన్, గన్నవరం విమానాశ్రయం, మచిలీపట్నం పోర్టు వంటివన్నీ సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి నేరుగా పరిశ్రమల స్థాపనకు, స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనకే ఉపయోగపడుతుంది.

2. ప్రకృతి విపత్తుల నుండి రక్షణ -- వరద ముంపు లేదు

అమరావతి అనేది పూర్తిగా ఒక ముంపు ప్రాంతం. అక్కడ వర్షపు నీటిని తోడడానికే పట్టిసీమ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న 17, 18 వేల క్యూసెక్కుల మోటార్లు పెట్టి, వేల కోట్ల రూపాయల కరెంట్ బిల్లుల భారాన్ని ప్రజలపై వేయాలి. కానీ ‘మావిగన్’ భౌగోళికంగా అత్యంత సురక్షితమైనది, ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకోగల స్థిరమైన ప్రాంతం.

3. సెల్ఫ్ ఫైనాన్స్ అనే బోగస్ మాటలకు చెక్

అమరావతిలో ఎకరం విలువ రూ. 4 కోట్లు కూడా లేనప్పుడు, అక్కడ ఉన్న మిగిలిన 5 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి తెచ్చిన వేల కోట్ల అప్పులు తీరుస్తామనడం పచ్చి అబద్ధం. ప్రజలు, వ్యాపారాలు లేని చోట 4 స్టార్ హోటళ్లు కడితే బ్యాంకులు దివాళా తీయడం ఖాయం. అదే ‘మావిగన్’ ప్రాంతంలో ఇప్పటికే భూమికి మార్కెట్ విలువ, వ్యాపార లావాదేవీలు అత్యధికంగా ఉన్నాయి.

4. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు ఆర్థిక రక్షణ

కేంద్ర ప్రభుత్వం చదరపు అడుగు నిర్మాణాన్ని కేవలం రూ. 4 వేలకే పూర్తి చేయవచ్చని స్పష్టంగా చెబుతుంటే, చంద్రబాబు ప్రభుత్వం మాత్రం రూ. 20 వేలు ఎందుకు వృథా చేస్తోందని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును వృథా చేయకుండా, కంటికి కనిపిస్తున్న అద్భుత వనరులను వాడుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని అనగాని రవి స్పష్టం చేశారు.



## మీనవోలులో వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించిన కర్నాటి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు కర్నాటి సుధాకర్ రెడ్డి హాజరు..**

**పలువురు ప్రముఖులతో కలిసి వధూవరులకు శుభాకాంక్షలు**

వెంకటాపురం : ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో శనివారం జరిగిన షేక్ బాజీ -- బేబీ దంపతుల కుమార్తె రెహనా మరియు జాన్ బాషాల వివాహ మహోత్సవానికి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన క్లాస్‌మేట్, చిన్ననాటి స్నేహితుడు షేక్ బాజీ కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి విచ్చేసిన కర్నాటి సుధాకర్ రెడ్డి నూతన దంపతులను నిండు మనసుతో ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో మీనవోలు గ్రామ వార్డు సభ్యుడు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ సభ్యుడు తలుపుల విజయబాబు, పి. శ్రీనివాసరావు, గూడూరు సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల కిషోర్ రెడ్డి, వెంకట్ రామిరెడ్డి, కొయ్య రాఘవ, శ్రీలక్ష్మి, రమణారెడ్డి, జి. వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రెడ్డి, కుటుంబరావు, రామాచారి, గోరీ బాజీ తదితరులు పాల్గొని నూతన దంపతులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడగా, బంధుమిత్రులు, ఆత్మీయులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.




## తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించిన బాసర జోన్--2 డీఐజీ శ్రీ ఆర్ భాస్కరన్, ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 11: నిర్మల్ జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశం -- నాణ్యమైన దర్యాప్తు, సమాచార వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి బాసర జోన్--2 డీఐజీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ ఆర్. భాస్కరన్, ఐపీఎస్., తొలిసారిగా నిర్మల్ జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో తొలి పరిచయ, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్., డీఐజీ కి పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో జిల్లా శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, పోలీసు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసి క్షేత్రస్థాయిలో నాణ్యమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ దర్యాప్తు, కేస్ అనాలిసిస్‌కు ప్రాధాన్యతనిస్తూ వేగవంతమైన విచారణ చేపట్టాలని, చట్టాల అమలులో కట్టుదిట్టంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని ఆదేశించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాల నియంత్రణ మాదకద్రవ్యాల నిర్మూలన కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ డా జి. జానకి షర్మిల, ఐపీఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి పీ టి) ద్వారా జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలను డీఐజీకి వివరించారు. ముఖ్యంగా ‘పోలీస్ అక్క’, ‘నారీ శక్తి’, ‘శివంగి టీమ్’, ‘గంజా గస్తీ’ వంటి కార్యక్రమాలు, మహిళలు, చిన్నారుల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అలాగే ‘పోలీస్ అక్క’ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మ అవార్డు లభించడం నిర్మల్ జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్., నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## కృష్ణా జిల్లా క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణి

కృష్ణా జిల్లా:గన్నవరం(వాయిస్ టుడే): కడప జిల్లాలోని పులివెందులలో జులై 11, 12 వ తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్లు శుక్రవారం రాత్రి పయనమయ్యాయి. జిల్లా అధ్యక్షులు స్టాలిన్ క్రీడా దుస్తులను పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనపరచి విజేతలుగా తిరిగిరవాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి మొట్ట మొదటి అంతర్జాతీయ క్రీడాకారుడు విజయ్ గోగులమూడి, పీడీ లు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
ఆదివారం 12 జూలై 2026



## హుగ్గెల్లి గ్రామంలో ఎస్ఐఆర్ పై అవగాహన, హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**పాల్గొన్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ళ.నర్సింహారెడ్డి**

**హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**

ఝరాసంగం జూలై 11 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో గ్రామ సర్పంచి శ్రీమతి పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాలను పూరించే విధానంపై శనివారం ప్రజలకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత దరఖాస్తులను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలనే దానిపై ఈ సందర్భంగా గ్రామస్థులకు స్పష్టమైన సూచనలు మరియు సలహాలు అందించారు. ?ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ డెస్క్ ద్వారా గ్రామస్థులు తమ ఫారాలను సులభంగా పూర్తి చేయడానికి అవసరమైన సహాయాన్ని నేరుగా పొందే వీలు కల్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పట్లోళ్ళ నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫారాల పూరింపులో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, దరఖాస్తులను సరైన పద్ధతిలో నింపాలని వారు సూచించారు. గ్రామస్థులు సందేహాలను నివృత్తి చేసి, ఫారాలు పూర్తి చేయడంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ?సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాజు,ఇమామ్ పటేల్,స్థానిక నాయకులు మునిందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,బాల్ రాజు,నరేష్, రాజశేఖర్,సిద్దారెడ్డి,మాణయ్య,పాండు,ముస్తఫా,ఇంద్రా రెడ్డి,అశోక్,రాజు మరియు పంచాయతీ కార్యదర్శి,ఆర్ఐ,బిఎల్వోల,బిఎల్ఏలు మరియు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ గురుకులం పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం



హుజూర్ నగర్, జూలై, 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ గురుకులం పాఠశాల లో శనివారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వివిధ రకాల మొక్కలు నాటి కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ సందర్బంగా పాఠశాల చైర్మన్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు ముందు తరాలకి మనమిచ్చే అసలైన ఆస్థి అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రియాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన పుట్టినరోజున కేకులు చాక్లెట్స్ కాకుండా మొక్కలు నాటడం వలన భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన ప్రకృతి స్వచ్ఛమైన వాయువుని ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఏవో జైపాల్ రెడ్డి,కో ఆర్డినేటర్ శ్రీమతి నాగమణి ,వైస్ ప్రిన్సిపాల్ శిరీష ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు .

## అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం ప్రారంభం

వరంగల్ ( వాయిస్ టుడే) జూలై 11: వరంగల్ నగరంలోని గొర్రె కుంటలో అభయ ఫౌండేషన్ వారు నూతనంగా నిర్మించిన గృహ సముదాయంలో శనివారం అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమాన్ని ఆ ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న వివిధ సేవ కార్యక్రమముల తో పాటు నేటి నుండి అన్నదాన కార్యక్రమన్ని నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. సమాజం లో పేద ప్రజలు అణగారిన వర్గాలకు కావలసినటువంటి సేవలను అందించడం గొప్ప విషయమని వక్తలు అన్నారు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి మాట్లాడుతూ తమ అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు పేదవాళ్లకు నిత్యాన్నదానం చేయడమే కాకుండా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ, హోమ్ ఫుడ్స్ తయారు చేయడం, విస్తరాకుల తయారీ మొదలైన స్వయం ఉపాధి కార్యక్రమాలలో శిక్షణ ఇస్తూ ఉపాధి మార్గం చూపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, స్టేషనరీ ,బుక్స్ ఇవ్వడంతోపాటు ఆర్టిజన్ విద్యార్థులకు స్పీచ్ తెరఫీ చికిత్స ఇప్పిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు తమ ట్రస్టు ద్వారా 40 లక్షల రూపాయల పై చిలుకు డబ్బులతో పేద వర్గాలకు నిత్యవసర సరుకులు, వివాహ కార్యక్రమాలకు సాయం చేయడం, దహన సంస్కారాలకు హార్దిక సహాయం అందించడం తోపాటు పలు ఉపాధి మార్గాలను చూపిస్తూ వారికి ఆర్థికంగా సహాయం చేసి నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, ఏఈఓ మోతే వేణు, అంబు ప్రసన్న ,పోలేపాక శ్రీలేఖ తోపాటు అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న మంగళపెల్లి హుస్సేన్

తొర్రూరు, జులై 11 వాయిస్ టుడే : చిట్యాల మండలం రుద్రవరం సహదేవులు ప్రశాంతి దంపతుల కుమారులు ఇషాంత్. అభియాన్. కుమార్తె అన్విత.హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ టీం సభ్యులు. బీఈడీ నరసరావుపేట ఏం రెడ్డి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్లాస్మేట్స్ మిత్రులు కొండా సుధాకర్. బిసు నాగరాజు. కృష్ణ. సిహెచ్ రమేష్. కలిసి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరికాయలపాడు బీసీ కాలనీలో తాగునీటి సంక్షోభం.. కాంగ్రెస్ పాలన వైఫల్యాలకు నిదర్శనమా..?

**మిషన్ భగీరథతో ప్రతి ఇంటికీ నీరందించిన బీఆర్ఎస్ పాలనను గుర్తు చేసుకుంటున్న ప్రజలు..!**

**రైతు సమస్యల పరిష్కారం కంటే రాజకీయ సభలకే ప్రాధాన్యమా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బాదావత్ బాలాజీ**

**వైరా నియోజకవర్గంలో తాగునీరు, పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధి పూర్తిగా గాడి తప్పిందని ఆరోపణ**

**రైతులకు యూరియా కొరత, ఫోన్ బుకింగ్ ఇబ్బందులపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్**

**రైతు ఆశీర్వాద సభల పేరుతో రాజకీయ విమర్శలు కాకుండా రైతు సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని సూచన**

**ఎంపీడీఓ, తహసీల్దార్‌లు గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల మధ్యకు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించాలని బీఆర్ఎస్ డిమాండ్**

**పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధి పనులను తక్షణమే పునఃప్రారంభించాలని విజ్ఞప్తి**

**ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని బాదావత్ బాలాజీ స్పష్టం**



వైరా ప్రతినిధి: వైరా నియోజకవర్గంలోని ఏన్కూర్ మండలం ఆరికాయలపాడు గ్రామ బీసీ కాలనీలో గత కొంతకాలంగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీరు, వంట నీరు, ఇతర గృహ అవసరాలకు నీరు లేక మహిళలు, వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారని స్థానికులు తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన బీఆర్ఎస్ నాయకుడు బాదావత్ బాలాజీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వైరా నియోజకవర్గంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అమలు చేసిన మిషన్ భగీరథ, పల్లె ప్రగతి, హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని బాలాజీ పేర్కొన్నారు. ట్రాక్టర్లతో చెత్త సేకరణ, సైడ్ కాలువల శుభ్రత, దోమల నివారణ మందుల పిచికారీ, గ్రామ కార్యదర్శుల ద్వారా ప్రతిరోజూ పనుల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించేవారని గుర్తు చేశారు.

ప్రస్తుతం వైరా నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, డ్రైనేజీ సమస్యలు, చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం, గ్రామీణ మౌలిక వసతుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మండల స్థాయి అధికారులు ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు? ఎంపీడీఓ, తహసీల్దార్‌లు గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను ఎందుకు సమీక్షించడం లేదు? నెలల తరబడి కొనసాగుతున్న సమస్యలకు బాధ్యత ఎవరిది? అని బాలాజీ ప్రశ్నించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం సాగు సీజన్‌లో యూరియా ఎరువుల కొరత, ఫోన్ ద్వారా బుకింగ్ ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని బాలాజీ పేర్కొన్నారు. రైతు ఆశీర్వాద సభల పేరుతో రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం కంటే, రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఎరువుల సరఫరా, ఫోన్ బుకింగ్ సమస్యలు, సాగునీటి అవసరాలు, పంటలకు గిట్టుబాటు ధర వంటి సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలి. రైతులను సభలకు పిలవడం కాదు... రైతులను నిజంగా 'రాజులుగా' నిలబెట్టే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలి అని బాదావత్ బాలాజీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

అదేవిధంగా, ప్రజలకు ఉపయోగం లేని రాజకీయ సభలు, బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం వల్ల గ్రామాల్లో తాగునీరు రాదు... రైతులకు యూరియా అందదు... ప్రజా సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. పంచాయతీలకు తక్షణమే నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధి పనులను పునఃప్రారంభించాలని, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, కాలువల శుభ్రత, చెత్త సేకరణను యథావిధిగా నిర్వహించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజలు మాటలు కాదు... పని చేసే పాలనను కోరుకుంటున్నారు. రైతు, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యంగా ఉండాలి. ప్రజలే తగిన సమయంలో తమ తీర్పు ఇస్తారు అని బాదావత్ బాలాజీ పేర్కొన్నారు.

## ఓటర్లకు అండగా నిలవాలి

**ఎన్యూమరేషన్ ఫారాల పూర్తి ప్రక్రియలో బీఎల్ఏలు సహకరించాలి**

**ఎస్ఐఆర్‌పై సందేహాల నివృత్తికి బీఆర్ఎస్ హెల్ప్‌లైన్ సెంటర్**

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, జూలై11 (వాయిస్ టుడే): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సూచించారు. 57వ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలతో శనివారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో ఓటర్లకు అందుబాటులో ఉండాలని బీఎల్ఏలకు సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి ఓటరును కలిసి వారికి అవసరమైన సమాచారం అందించాలని అన్నారు. 2002 ఓటర్ జాబితాకు సంబంధించి ఓటర్లలో ఉన్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, ఆన్‌లైన్ మరియు ప్రింట్ ఓటర్ లిస్టుల ద్వారా అవసరమైన వివరాలను అందించాలని సూచించారు. 57వ డివిజన్ పరిధిలోని ప్రతి బూత్ స్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏల పనితీరు, ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జ్ దూలం వెంకన్న, బీఎల్ఏలు రవి యాదవ్, సందీప్ యాదవ్, బాషా, కృష్ణ, అనిల్ కుమార్, ప్రభాకర్, వెంకన్న, రఘోత్తంరెడ్డి, లింగారెడ్డి, రాజేందర్ రెడ్డి, సంతోష్ కుమార్, సమ్మయ్య, విష్ణు, సతీష్, రవి కుమార్, రాజమౌళి, పాషా, మంజూర్, పద్మావతి, రమేష్, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఐఆర్‌పై బీఆర్ఎస్ హెల్ప్‌లైన్ సెంటర్**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు, ఓటర్లకు సహాయంగా ఉండేందుకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాలతో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేయడం, అవసరమైన సలహాలు, సూచనలు అందించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హెల్ప్‌లైన్ సెంటర్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

హెల్ప్‌లైన్ సెంటర్ బాధ్యులు, డివిజన్ల వివరాలు:

జోరిక రమేష్ -- 9100900734
డివిజన్లు: 30, 47, 48, 49, 50, 51
బైరపాక ప్రశాంత్ -- 9701291053
డివిజన్లు: 4, 9, 11, 29
రామ్మూర్తి -- 9307749999
డివిజన్లు: 60, 61, 62, 63
రాకేష్ యాదవ్ -- 8885000232
డివిజన్లు: 5, 31, 6, 10
వినీల్ రావు -- 9281044401
డివిజన్లు: 52, 53, 54, 57
వీరస్వామి -- 9963603676
డివిజన్లు: 7, 8, 58, 59

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు అవసరమైన సమాచారం అందించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తయ్యేలా బీఆర్ఎస్ పార్టీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాం

**ఇప్పటివరకు 11 వేల కోట్ల వరకు ఉచిత బస్ ప్రయాణాలు జరిగాయి**

**ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలనేది ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుజూర్ నగర్, జులై,11 ( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో 3.52 ,కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్‌నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**